# సంఖ్యా కాండము 16వ అధ్యాయము

## కోరహు, దాతాను, అబీరాములు

1 లేవికి మునిమనుమడును కహాతుకు మనుమడును ఇస్హారు కుమారుడునగు కోరహు, రూబేనీయులలో ఏలీయాబు కుమారులైన
దాతాను అబీరాములును, పేలెతు కుమారుడైన ఓనును యోచించుకొని 2 ఇశ్రాయేలీయులలో పేరుపొందిన సభికులును సమాజ ప్రధా
నులునైన రెండువందలయేబదిమందితో మోషేకు ఎదురుగా లేచి3 మోషే అహరోనులకు విరోధముగా పోగుపడి – మీతో మాకిక పని
లేదు; ఈ సర్వసమాజములోని ప్రతివాడును పరిశుద్ధుడే యెహోవా వారి మధ్యనున్నాడు; యెహోవా సంఘముమీద మిమ్మును మీరేల
హెచ్చించుకొనుచున్నారనగా, 4మోషే ఆ మాట విని సాగిలపడెను. అటుతరువాత అతడు కోరహుతోను వాని సమాజముతోను ఇట్లనెను
5 – తనవాడు ఎవడో పరిశుద్ధుడు ఎవడో రేపు యెహోవా తెలియజేసి వానిని తన సన్నిధికి రానిచ్చును. ఆయన తాను ఏర్పరచు కొనిన
వానిని తనయొద్దకు చేర్చుకొనును. 6 ఈలాగు చేయుడి, కోరహును అతని సమస్త సమూహమునైన మీరును ధూపార్తులను తీసికొని
వాటిలో అగ్నియుంచి రేపు యెహోవా సన్నిధిని వాటిమీద ధూపద్రవ్యము వేయుడి. 7 అప్పుడు యెహోవా యేమనుష్యుని యేర్పరచు
కొనునో వాడే పరిశుద్ధుడు. లేవి కుమారులారా, మీతో నాకిక పనిలేదు. 8 మరియు మోషే కోరహుతో ఇట్లనెను – లేవి కుమారులారా
వినుడి. 9 తన మందిరసేవచేయుటకు యెహోవా మిమ్మును తన యొద్దకు చేర్చుకొనుటయు, మీరు సమాజము ఎదుట నిలిచివారు
చేయవలసిన సేవ చేయునట్లు ఇశ్రాయేలీయుల దేవుడు ఇశ్రాయేలీయుల సమాజములో నుండి మిమ్మును వేరుపరచుటయు మీకు
అల్పముగా కనబడునా? 10 ఆయన నిన్నును నీతో లేవీయులైన నీ గోత్రపువారి నందరిని చేర్చుకొనెను గదా. అయితే మీరు యాజ
కత్వము కూడ కోరుచున్నారు. 11 ఇందు నిమిత్తము నీవును నీ సమస్త సమాజమును యెహోవాకు విరోధముగా పోగైయున్నారు.
అహరోను ఎవడు? అతనికి విరోధముగా మీరు సణుగనేల అనెను.

**Numbers 16** **: *The rebellion of Korah, Dathan, and Abiram Korah contends for the priesthood.*** 16:1 Now Korah, the son of Izhar, the son of Kohath, the son of Levi, and Dathan and Abiram, the sons of Eliab, and On, the son of Peleth, sons of Reuben, took *men:* 16:2 And they rose up before Moses, with certain of the children of Israel, two hundred and fifty princes of the assembly, famous in the congregation, men of renown: 16:3 And they gathered themselves together against Moses and against Aaron, and said unto them, *Ye take* too much upon you, seeing all the congregation *are* holy, every one of them, and the LORD *is* among them: wherefore then lift ye up yourselves above the congregation of the LORD? 16:4 And when Moses heard *it,* he fell upon his face: 16:5 And he spake unto Korah and unto all his company, saying, Even to morrow the LORD will shew who *are* his, and *who is* holy; and will cause *him* to come near unto him: even *him* whom he hath chosen will he cause to come near unto him. 16:6 This do; Take you censers, Korah, and all his company; 16:7 And put fire therein, and put incense in them before the LORD to morrow: and it shall be *that* the man whom the LORD doth choose, he *shall be* holy: *ye take* too much upon you, ye sons of Levi. 16:8 And Moses said unto Korah, Hear, I pray you, ye sons of Levi: 16:9 *Seemeth it but* a small thing unto you, that the God of Israel hath separated you from the congregation of Israel, to bring you near to himself to do the service of the tabernacle of the LORD, and to stand before the congregation to minister unto them? 16:10 And he hath brought thee near *to him,* and all thy brethren the sons of Levi with thee: and seek ye the priesthood also? 16:11 For which cause *both* thou and all thy company *are* gathered together against the LORD: and what *is* Aaron, that ye murmur against him?

## దాతాను అబీరాముల అవిధేయత, యెహోవా మహిమ

12 అప్పుడు మోషే ఏలీయాబు కుమారులైన దాతాను అబీరాములను పిలువనంపించెను. 13 అయితే వారు – మేము రాము;
ఈ అరణ్యములో మమ్మును చంపవలెనని పాలు తేనెలు ప్రవహించు దేశములోనుండి మమ్మును తీసికొనివచ్చుట చాలనట్టు, మా మీద
ప్రభుత్వము చేయుటకును నీకధికారము కావలెనా? 14 అంతేకాదు నీవు పాలు తేనెలు ప్రవహించు దేశములోనికి మమ్మును తీసికొని
రాలేదు; పొలములు ద్రాక్షతోటలుగల స్వాస్థ్యము మాకియ్యలేదు; ఈ మనుష్యుల కన్నులను ఊడదీయుదువా? మేము రాము అనిరి.
15 అందుకు మోషే మిక్కిలి కోపించి – నీవు వారి నైవేద్యమును లక్ష్యపెట్టకుము. ఒక్క గాడిదనైనను వారియొద్ద నేను తీసికొనవలేదు;
వారిలో ఎవనికిని నేను హాని చేయలేదని యెహోవా యొద్ద మనవిచేసెను. 16 మరియుమోషే కోరహుతో–నీవును నీ సర్వసమూహమును,
అనగా నీవును వారును అహరోనును రేపు యెహోవా సన్నిధిని నిలువవలెను. 17 మీలో ప్రతివాడును తన తన ధూపార్తిని తీసికొని
వాటి మీద ధూపద్రవ్యము వేసి, ఒక్కొక్కడు తన ధూపార్తిని పట్టుకొని రెండువందల ఏబది ధూపార్తులను యెహోవా సన్నిధికి తేవలెను,
నీవును అహరోనును ఒక్కొక్కడు తన ధూపార్తిని తేవలెనని చెప్పెను. 18 కాబట్టి వారిలో ప్రతివాడును తన ధూపార్తిని తీసికొని వాటిలో
అగ్నియుంచి వాటిమీద ధూపద్రవ్యము వేసినప్పుడు,వారును మోషే అహరోనులును ప్రత్యక్షపు గుడారముయొక్క ద్వారమునొద్ద నిలిచిరి.
19 కోరహు ప్రత్యక్షపు గుడారము యొక్క ద్వారమునొద్దకు సర్వసమాజమును వారికి విరోధముగా పోగుచేయగా యెహోవా మహిమ

సర్వసమాజమునకు కనబడెను. 20 అప్పుడు యెహోవా – మీరు ఈ సమాజములో నుండి అవతలికి వెళ్లుడి. 21 క్షణములో నేను
వారిని కాల్చివేయుదునని మోషే అహరోనులతో చెప్పగా 22 వారు సాగిలపడి – సమస్త శరీరాత్మలకు దేవుడవైన దేవా, యీ యొక్కడు
పాపము చేసినందున ఈ సమస్త సమాజము మీద నీవు కోపపడుదువా? అని వేడుకొనిరి.

***Disobedience of Dathan and Abiram. The glory of the Lord appears The intercession of Moses and Aaron.)*** 16:12 And Moses sent to call Dathan and Abiram, the sons of Eliab: which said, We will not come up: 16:13 *Is it* a small thing that thou hast brought us up out of a land that floweth with milk and honey, to kill us in the wilderness, except thou make thyself altogether a prince over us? 16:14 Moreover thou hast not brought us into a land that floweth with milk and honey, or given us inheritance of fields and vineyards: wilt thou put out the eyes of these men? we will not come up. 16:15 And Moses was very wroth, and said unto the LORD, Respect not thou their offering: I have not taken one ass from them, neither have I hurt one of them. 16:16 And Moses said unto Korah, Be thou and all thy company before the LORD, thou, and they, and Aaron, to morrow: 16:17 And take every man his censer, and put incense in them, and bring ye before the LORD every man his censer, two hundred and fifty censers; thou also, and Aaron, each *of you* his censer. 16:18 And they took every man his censer, and put fire in them, and laid incense thereon, and stood in the door of the tabernacle of the congregation with Moses and Aaron. 16:19 And Korah gathered all the congregation against them unto the door of the tabernacle of the congregation: and the glory of the LORD appeared unto all the congregation. 16:20 And the LORD spake unto Moses and unto Aaron, saying, 16:21 Separate yourselves from among this congregation, that I may consume them in a moment. 16:22 And they fell upon their faces, and said, O God, the God of the spirits of all flesh, shall one man sin, and wilt thou be wroth with all the congregation?

## భూమి తన నోరు తెరచి వారిని మ్రింగివేయుట

23 అప్పుడు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచెను 24 కోరహు దాతాను అబీరాములయొక్క నివాసముల చుట్టుపట్ల నుండి
తొలగిపోవుడని జనసమాజముతో చెప్పుము. 25 అప్పుడు మోషే లేచి దాతాను అబీరాముల యొద్దకు వెళ్లగా ఇశ్రాయేలీయుల పెద్దలు
అతని వెంట వెళ్లిరి. 26 అతడు – ఈ దుష్టుల గుడారములయొద్ద నుండి తొలగిపోవుడి; మీరు వారి పాపములన్నిటిలో పాలివారై
నశింపక యుండునట్లు వారికి కలిగినదేదియు ముట్టకుడి అని ఆ సమాజముతో అనెను. 27కాబట్టి వారు కోరహు దాతఆను అబీరాముల
నివాసముల యొద్దనుండి ఇటు అటు లేచిపోగా, దాతాను అబీరాములును వారి భార్యలును వారి కుమారులును వారి పసిపిల్లలును తమ
గుడారముల ద్వారమున నిలిచిరి. 28 మోషే ఈ సమస్త కార్యములను చేయుటకు యెహోవా నన్ను పంపెననియు, నా అంతట నేనే
వాటిని చేయలేదనియు దీనివలన మీరు తెలిసికొందురు. 29మనుష్యులందరికి వచ్చు మరణమువంటి మరణమువీరు పొందినయెడలను,
సమస్త మనుష్యులకు కలుగునదే వీరికి కలిగిన యెడల, యెహోవా నన్ను పంపలేదు. 30 అయితే యెహోవా గొప్ప వింత పుట్టించుట
వలన వారు ప్రాణములతో పాతాళములో కూలునట్లు భూమి తన నోరు తెరచి వారిని వారికి కలిగిన సమస్తమును మ్రింగివేసిన యెడల
వారు యెహోవాను అలక్ష్యము చేసిరని మీకు తెలియుననెను. 31 అతడు ఆ మాటలన్నియు చెప్పి చాలించగానే వారి క్రింది నేల జార
విడిచెను. 32 భూమి తన నోరు తెరచి వారిని వారి కుటుంబములను కోరహు సంబంధులందరిని వారి సమస్త సంపాద్యమును
మ్రింగివేసెను. 33 వారును వారి సంబంధులందరును ప్రాణముతో పాతాళములో కూలిరి; భూమి వారిని మ్రింగివేసెను; వారు
సమాజములోఉండకుండ నశించిరి. 34 వారి చుట్టునున్న ఇశ్రాయేలీయులందరు వారి ఘోష విని – భూమి మనలను మ్రింగివేయు
నేమో అనుకొనుచు పారిపోయిరి

***The earth swallows up Dathan and Abiram.*** 16:23 And the LORD spake unto Moses, saying, 16:24 Speak unto the congregation, saying, Get you up from about the tabernacle of Korah, Dathan, and Abiram. 16:25 And Moses rose up and went unto Dathan and Abiram; and the elders of Israel followed him. 16:26 And he spake unto the congregation, saying, Depart, I pray you, from the tents of these wicked men, and touch nothing of theirs, lest ye be consumed in all their sins. 16:27 So they gat up from the tabernacle of Korah, Dathan, and Abiram, on every side: and Dathan and Abiram came out, and stood in the door of their tents, and their wives, and their sons, and their little children. 16:28 And Moses said, Hereby ye shall know that the LORD hath sent me to do all these works; for *I have* not *done them* of mine own mind. 16:29 If these men die the common death of all men, or if they be visited after the visitation of all men; *then* the LORD hath not sent me. 16:30 But if the LORD make a new thing, and the earth open her mouth, and swallow them up, with all that *appertain* unto them, and they go down quick into the pit; then ye shall understand that these men have provoked the LORD. 16:31 And it came to pass, as he had made an end of speaking all these words, that the ground clave asunder that *was* under them: 16:32 And the earth opened her mouth, and swallowed them up, and their houses, and all the men that *appertained* unto Korah, and all *their* goods. 16:33 They, and all that *appertained* to them, went down alive into the pit, and the earth closed upon them: and they perished from among the congregation. 16:34 And all Israel that *were* round about them fled at the cry of them: for they said, Lest the earth swallow us up *also*.

## ఇశ్రాయేలీయులకు జ్ఞాపకసూచనగా బలిపీఠమునకు కప్పుగా వెడల్పయిన రేకులు

35 మరియు యెహోవా యొద్దనుండి అగ్ని బయలుదేరి ధూపార్పణమును తెచ్చిన ఆ రెండువందల ఏబదిమందిని కాల్చివేసెను.
36 అప్పుడు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను – నీవు యాజకుడగు అహరోను కుమారుడైన ఎలియాజరుతో ఇట్లనుము – ఆ

అగ్ని మధ్యనుండి ఆ ధూపార్తులను ఎత్తుము, అవి ప్రతిష్ఠితమైనవి. 37 ఆ అగ్నిని దూరముగా చల్లుము. పాపముచేసి తమ ప్రాణములకు ముప్పు తెచ్చుకొనిన వీరి ధూపార్తులను తీసికొని బలిపీఠమునకు కప్పుగా వెడల్పయిన రేకులను చేయవలెను. 38 వారు యెహోవా సన్నిధికి వాటిని తెచ్చినందున అవి ప్రతిష్ఠితమైనవి; అవి ఇశ్రాయేలీయులకు ఆనవాలుగా ఉండును. 39 అహరోను సంతాన సంబంధికాని అన్యుడెవడును యెహోవా సన్నిధిని ధూపము అర్పింప సమీపించి, కోరహువలెను 40 అతని సమాజమువలెను కాకుండునట్లు ఇశ్రాయేలీయులకు జ్ఞాపకసూచనగా ఉండుటకై యాజకుడైన ఎలియాజరు కాల్చబడినవారు అర్పించిన యిత్తడి ధూపార్తులను తీసి యెహోవా మోషే ద్వారా తనతో చెప్పినట్లు వాటితో బలిపీఠమునకు కప్పుగా వెడల్పయిన రేకులు చేయించెను.

***The company of Korah consumed.*** 16:35 And there came out a fire from the LORD, and consumed the two hundred and fifty men that offered incense. 16:36 And the LORD spake unto Moses, saying, 16:37 Speak unto Eleazar the son of Aaron the priest, that he take up the censers out of the burning, and scatter thou the fire yonder; for they are hallowed. 16:38 The censers of these sinners against their own souls, let them make them broad plates *for* a covering of the altar: for they offered them before the LORD, therefore they are hallowed: and they shall be a sign unto the children of Israel. 16:39 And Eleazar the priest took the brasen censers, wherewith they that were burnt had offered; and they were made broad *plates for* a covering of the altar: 16:40 *To be* a memorial unto the children of Israel, that no stranger, which is not of the seed of Aaron, come near to offer incense before the LORD; that he be not as Korah, and as his company: as the LORD said to him by the hand of Moses

## ఇశ్రాయేలీయుల సణుగుడు, సణుగుడి ఫలితముగా తెగులు

41 మరునాడు ఇశ్రాయేలీయుల సర్వసమాజము మోషే అహరోనులకు విరోధముగా సణుగుచు – మీరు యెహోవా ప్రజలను చంపితిరని చెప్పి42సమాజము మోషే అహరోనులకువిరోధముగా కూడెను. వారు ప్రత్యక్షపు గుడారమువైపు తిరిగి చూడగా ఆ మేఘము దాని కమ్మెను; యెహోవా మహిమయు కనబడెను. 43 మోషే అహరోనులు ప్రత్యక్షపు గుడారము ఎదుటికి రాగా 44 యెహోవా – మీరు ఈ సమాజము మధ్యనుండి తొలగి పోవుడు; 45క్షణములో నేనువారిని నశింపజేయుదునని మోషేకు సెలవియ్యగా వారు సాగిల పడిరి. 46 అప్పుడు మోషే– నీవు ధూపార్తిని తీసికొని బలిపీఠపు నిప్పులతో నింపి ధూపమువేసి వేగముగా సమాజము నొద్దకు వెళ్లి వారి నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయుము; కోపము యెహోవా సన్నిధినుండి బయలుదేరెను; తెగులు మొదలుపెట్టెనని అహరోనుతో చెప్పగా 47 మోషే చెప్పినట్లు అహరోను వాటిని తీసికొని సమాజ మధ్యకు పరుగెత్తి పోయినప్పుడు తెగులు జనులలో మొదలుపెట్టి యుండెను; కాగా అతడు ధూపముచేసి ఆ జనుల నిమిత్తము ప్రాయశ్చిత్తము చేసెను. 48 అతడు చచ్చినవారికిని బ్రతికియున్న వారికిని మధ్యను నిలువబడగా తెగులు ఆగెను. 49 కోరహు తిరుగుబాటున చనిపోయినవాడుగాక పదునాలుగువేల ఏడువందల మంది ఆ తెగులు చేత చచ్చిరి. 50 ఆ తెగులు ఆగినప్పుడు అహరోను ప్రత్యక్షపు గుడారముయొక్క ద్వారము దగ్గరనున్న మోషే యొద్దకు తిరిగివచ్చెను.

***The people murmur A plague sent.*** 16:41 But on the morrow all the congregation of the children of Israel murmured against Moses and against Aaron, saying, Ye have killed the people of the LORD. 16:42 And it came to pass, when the congregation was gathered against Moses and against Aaron, that they looked toward the tabernacle of the congregation: and, behold, the cloud covered it, and the glory of the LORD appeared. 16:43 And Moses and Aaron came before the tabernacle of the congregation. 16:44 And the LORD spake unto Moses, saying, 16:45 Get you up from among this congregation, that I may consume them as in a moment. And they fell upon their faces. 16:46 And Moses said unto Aaron, Take a censer, and put fire therein from off the altar, and put on incense, and go quickly unto the congregation, and make an atonement for them: for there is wrath gone out from the LORD; the plague is begun. 16:47 And Aaron took as Moses commanded, and ran into the midst of the congregation; and, behold, the plague was begun among the people: and he put on incense, and made an atonement for the people. 16:48 And he stood between the dead and the living; and the plague was stayed. 16:49 Now they that died in the plague were fourteen thousand and seven hundred, beside them that died about the matter of Korah. 16:50 And Aaron returned unto Moses unto the door of the tabernacle of the congregation: and the plague was stayed.